వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 03 సెప్టెంబర్ 2022

టిడిపి విస్తృత సమావేశానికి హాజరైన పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసుల రెడ్డి

వార్త IVవ పేజీలో

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : డిఎస్‌పి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో మెలగాలని డిఎస్‌పి రవిమనోహరాచారి శుక్రవారం విద్యార్థులతో సదస్సు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి ఆధ్యక్షతన ఆత్మహత్యల నివారణ, మనోధైర్యంతో ఎలా ఎదుర్కోవాలి అన్న వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు ప్రేమ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటూ వయస్సులో జరిగే చిన్న పొరొపాటు వల్ల జీవితాంతం అనేక సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవ జీవితరం ఎంతో ఉత్తమమైనదన్నారు. క్రమశిక్షణతో మెలిగి ఉన్నత చదువులు చదివినపుడే తల్లిదండ్రులకు గుర్తింపు వస్తుందన్నారు. కళాశాలలో ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు మా దృష్టికి తెస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ సదస్సులో ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినులు, జూనియర్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

తండ్రికి తనయుడి నివాళులు

- కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్ఆర్‌కు నివాళులు

వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిళ, సీఎం వైఎస్ జగన్, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరిస్తున్న సీఎం జగన్

వేంపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయకు విచ్చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం డాక్టర్ వైఎస్ఆర్ ఘాట్ వద్దకు సీఎం జగన్ చేరుకుని తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, సోదరి షర్మిళ, కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ప్రార్థనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర బీసీ, ఐఅండ్‌పీఆర్ శాఖ మంత్రి శ్రీనివాస వేణు గోపాలకృష్ణ, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పోతుల సునీత, గంగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ అకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుధ, పార్థసారథి, జితేంద్రనాథరెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, తదితరులు వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పులి సునీల్‌కుమార్, మల్లేల ఝాన్సీ, రాజంపేట యానాదయ్య, జింకా విజయలక్ష్మి, తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్‌లో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై నాయకులు, అధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు.

మండలాల వారిగా సీఎం సమీక్ష :

ఒక వ్యవస్థ సక్రమంగా నడవాలంటే ఎక్కడా వివక్షకు తావుండ కూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇడుపులపాయలో దివంగత వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం చక్రాయపేట, వేంపల్లె మండలాలకు సంబంధించిన అభివృద్ధి పనులపై నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాయకుడు తన, పర బేధం లేకుండా సమాంతర వ్యవస్థ సాగేట్లు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఆంధ్రరాష్ట్ర పాలసీ అమలుకు అన్ని వర్గాలకు చెందిన ప్రజల సమ్మతి అవసరం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయలో సాయంత్రం వరకు పులివెందుల నియోకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అంశాలపై స్థానిక నాయకులు, అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా పంటల బీమా విషయంలో గతంలో ఎన్నడూలేని విధంగా రూ.3వేల కోట్లు బీమా అందించిన ఘనత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానిదే అన్నారు. పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ ఏజన్సీ (పాడా) పరిధిలో జరుగుతున్న పనులపై సీఎం సమీక్షించారు. ఆసుపత్రుల్లో వైద్యుల నియామకాలపై ఆయన మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖలోనే 40వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. చక్రాయపేట మండలంలో రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. సొంత నియోజకవర్గ ప్రజలపై మమకారం, స్థానిక బంధువులు, స్నేహితులను ఒకే చోట కలిసిన ఆనందంతో నియోజకవర్గ నాయకులను పేరుపేరున ఆప్యాయంగా పలకరించారు. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి సంక్షిప్తంగా కలెక్టరు విజయ్ రామరాజు నిర్వహించారు. చక్రాయపేట మండలం వేంపల్లె రూరల్, అర్బన్ ప్రాంతాలతో పాటు పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పురోగతిపై పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి వివరించారు. చక్రాయపేట మండలంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల్లో భాగంగా కాలేటివాగు ప్రాజెక్టు నిర్మాణం, గండి పుణ్యక్షేత్రం ఆలయ పునర్నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అలాగే చక్రాయపేట మండలం పులివెందుల నియోజకవర్గంలో విలీనం కావడంతో ప్రజలు ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వేంపల్లె మండలంలోని నాయకులతో మాట్లాడుతూ వేంపల్లె పట్టణంలోనే పాడా నుండి రూ.63కోట్ల వ్యయంతో పలు రకాల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టరు విజయ్‌రామరాజు వివరించారు. రూ.222.33కోట్ల వ్యయంతో వివిధ శాఖల నుండి నిధులను ఖర్చు చేస్తూ నిర్మిస్తున్న నిర్మాణాలను ఒక్కొక్కటిగా పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వేంపల్లె పట్టణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే నూతన పాఠశాల నిర్మాణం, డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు నిర్మాణంతో వేంపల్లె రూపురేఖలు మాత్రమే కాకుండా వేంపల్లె వాసుల జీవనశైలిని మార్చినందుకు మండల ప్రజల తరపున వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు మీ సహకారం అవసరం అని తెలిపారు. అలాగే గ్రామాల్లోని సచివాలయాల ద్వారా ఏ ప్రభుత్వం అందించని విధంగా ప్రజలకు సేవలు అందుతున్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వేంపల్లి ప్రభుత్వాసుపత్రికి డాక్టర్లకు కొత్త గురించి ముఖ్యమంత్రికి విన్నవించగా సెప్టెంబర్ 15న 40 వేల మంది డాక్టర్ల రిక్రూట్మెంట్ ఉంది ఈ సెప్టెంబర్ లాస్ట్ లోపల కొత్త డాక్టర్లను అందర్నీ ఫుల్ ఫ్రిడ్జ్ లో వేంపల్లిలో రిక్రూట్ చేయవలసిందిగా తన ముఖ్య కార్యదర్శి ధనుంజయ రెడ్డి గారిని మరియు జిల్లా కలెక్టర్ గారిని ఆదేశించడం జరిగింది అలాగే వేంపల్లిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ కు సంబంధించి చెల్లించవలసిన నష్టపరిహారం ఇవ్వవలసిన మొత్తము 25 కోట్ల రూపాయలు కావాలని విన్నవించగా 15 రోజులు లోపల బడ్జెట్ రిలీజ్ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, కలెక్టరు విజయ్‌రామరాజు, జేసీ సాయికాంత్ వర్మ, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్ రెడ్డి, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన - కర్నూల్ డీఐజీ సింధిల్‌కుమార్

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

మండల సర్కిల్ పోలీసుస్టేషన్‌ను శుక్రవారం కర్నూలు డీఐజీ సింధిల్ కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాత, కొత్త కేసుల రికార్డులు పరిశీలించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించి శాంతి భద్రతలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. మారుమూల ప్రాంతాలైన ఎర్రచందనం మత్తు పదార్థాలపై నిఘా పెట్టాలని ఆయన సూచించారు. పూర్తిస్థాయిలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో లక్కిరెడ్డిపల్లె మీదుగా వెళ్తుండగా స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా ఆవరణం ఉంచుకోవాలన్నారు. అలాగే ఏదైనా కక్షపూరిత కేసులు ఉంటే సకాలంలో స్పందించి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులకు సూచించారు. అనంతరం దస్త్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ వరప్రసాద్, ఎస్సై వినోద్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

రాష్ట్ర హైకోర్టు జడ్జీకి ఘనస్వాగతం

కడప లీగల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

రాష్ట్ర హైకోర్టు జడ్జీ కడప అడ్మినిస్ట్రేటీవ్ జడ్జీ జస్టీస్ బట్టు దేవానంద్‌కు శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఘన స్వాగతం లభించింది. ఈనెల 3వ తేదీ బద్వేలు నందు సీనియర్ సివిల్ జడీజ కోర్టును ప్రారంభించే నిమిత్తం జిల్లాకు చేరుకున్న ఆయనకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.సోలమన్‌రాజు, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శ్రీమతి ఎస్.కవిత, ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జీ జస్టీస్ సి.ఎన్.మూర్తి, ఫోర్త్ అడిషనల్ జిల్లా అండ్ సెషన్ జడ్జీ శ్రీమతి గీత, పర్మనెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్ జస్టీస్ ఎస్.ప్రసాద్, ప్రిన్సిపల్ సెషన్ సీనియర్ జడ్జీ ఎస్.కృష్ణన్ కుట్టి, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, డీఎఫ్ఓ రవీంద్ర దామ, ఏఎస్పీ నీలం పూజిత, డీఎస్పీ శివారెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

వినాయకుడికి ఘనంగా వీడ్కోలు

వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

మూడో రోజు నిమజ్జనానికి భారీగా తరలిన గణనాధులు

బద్వేలు, సెప్టెంబరు 02 ప్రభాతవార్త

ఊరేగింపుగా వెళుతున్న వినాయకుడు, వేలంపాటలో లడ్డు దక్కించుకున్న కాల్వ చెన్నయ్య కుటుంబ సభ్యులు.

వినాయక చవితి ఉత్సవాలు వాడవాడలా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలో ఎక్కడ చూసినా వినాయకుని ప్రతిమలు దర్శనమించాయి. వరుసగా మూడు రోజుల పాటు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయకునికి వీడ్కోలు పలికారు. నిమజ్జనానికి భారీ ఎత్తున వినాయక ప్రతిమలు తరలివెళ్ళాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలలో మొదటి రోజు నుంచి భజన కార్యక్రమాలతో మొదలై రెండవ రోజు హరి కథ, బుర్రికథలు నిర్వహించి, కొన్ని ప్రాంతాల్లో భక్తులను ఆకట్టుకునేలా నృత్య ప్రదర్శనలు చేపట్టారు. మూడో రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గణనాధుని ప్రతిమల వద్ద ఉంచిన లడ్డు, చెరుకు గడెలు, వెలగ పండ్లు వేలంపాట నిర్వహించగా ఈ సారి పెద్ద ఎత్తున వేలంపాటలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. గత 2 సంవత్సరాలుగా కోవిడ్ కారణంగా ఉత్సవాలు జరపక పోవడంతో ఈ సారి భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా చిన్న పిల్లలు కూడా వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. మూడో రోజు పట్టణం లోని 80 శాతం విగ్రహాలు ఊరేగింపుగా నిమజ్జనానికి తరలివెళ్ళాయి. వినాయకుని వెంట భజన కార్యక్రమాలతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టి తమ భక్తిని చాటుకున్నారు. ఇక వెళ్ళిరావయ్యా వినాయకా అంటూ పెద్దలు, పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. శివా నగర్‌లో కాల్వ చెన్నయ్య 34500 రూపాయలతో స్వామివారి లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకోగా, రెడ్డెయ్య మఠం వీధిలో 45000 రూపాయలకు రాజమోహన్, నెల్లూరు రోడ్‌లోని కొండారెడ్డి వీధిలో బత్తల వెంకటసుబ్బారెడ్డి అనే వ్యక్తి 1,15,000 రూపాయలకు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. ఇలా ప్రతి చోట వేల రూపాయలు వేలంపాటలో స్వామివారి లడ్డును దక్కించుకున్నారు.

డిగ్రీ ఫైనల్ పరీక్షా ఫలితాలలో ఎస్‌డిహెచ్‌ఆర్ టౌన్ ఫస్ట్

రాయచోటి, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:

డిగ్రీ ఫైనల్ ఇయర్ ఆరవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీలో గల దేవపట్ల హరినాథరెడ్డి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు టౌన్ ఫస్ట్ అండ్ సెకండ్ ర్యాంక్‌లు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ రామ సునీల్‌రెడ్డి తెలిపారు. యోగివేమన యూనివర్శిటీ డిగ్రీ ఫైనల్ సెమిస్టర్‌లో విడుదల చేసిన ఫలితాల్లో సి. హరిత బి.ఎస్సీలో 979 మార్కులతో టౌన్ సాధించగా, ఎస్. అంజలి 9.78 మార్కులతో టౌన్ సెకండ్ ర్యాంక్ సాధించారు. అలాగే యూనివర్శిటీ స్థాయిలోనే టాప్ మార్కులతో పాటు అత్యధిక మార్కుల డిస్టెన్స్ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం సాధించడం మన రాయచోటి పట్టణానికే గర్వకారణం. డిగ్రీ సిలబస్‌తో పాటు కాంపిటిటివ్ ఎగ్జామ్స్‌కి ఉపయోగపడే విధంగా కోచింగ్ ఇస్తూ ప్రతి ఒక్కరికి డిగ్రీతో పాటు ఉద్యోగం ఇచ్చే విధంగా ముందుకు పోతున్నామన్నారు. అత్యుతమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని కళాశాల డైరెక్టర్ డి. రామసునిల్ రెడ్డి, కళాశాల వ్యవస్థాపకులు డి. హరినాథరెడ్డిలు అభినందించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ వంద శాతం అమలు చేయాలి

ప్రభుత్వ ప్రియారిటీ భవన నిర్మాణాలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి

ముఖ్యమంత్రి ప్రత్యే ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి

రాయచోటి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పక్కాగా అమలు చేసి రోగులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే.ఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయం నుంచి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే.ఎస్.జవహర్ రెడ్డి డాక్టర్ల బయోమెట్రిక్, ప్రభుత్వ ప్రయారిటీ భవన నిర్మాణాల పురోగతి, సచివాలయాల నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లాలోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, డిఆర్ఓ సత్యనారాయణ, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కేఎస్.జవహర్?రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సిబ్బంది కొరత లేకుండా అవసరం మేరకు అన్ని పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం, మందులు అందజేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల చెంతకే పాలన అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కలను నెరవేర్చేందుకు భవన నిర్మాణ పనులను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రియారిటి భవన నిర్మాణాలకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే త్వరితగతిన పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్లు, సిబ్బంది పని చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణ పనులలో వెనకబడితే సహించేది లేదని, నిర్లక్ష్యంగా ఉన్నా అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్లి భవన నిర్మాణ పనులలో పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. సిమెంటు సప్లై జరుగుతుందని, బిల్లులు కూడా సకాలంలో పడుతున్నాయని, త్వరగా భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ఉద్యోగులందరికీ త్వరలో ముఖ హాజరు

రాయచోటి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులందరికీ త్వరలో ముఖ హాజరు ప్రవేశపెట్టనున్నారు తొలుత ఉపాధ్యాయులకు అమలు చేసి దశలవారీగా అన్ని శాఖల్లోని ఉద్యోగులకు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది వైద్యారోగ్య శాఖలో బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం మందేముఖ ఆధారిత హాజరు వేయడం గమనార్హం .చాలామంది ఉపాధ్యాయులు ముఖ ఆధారిత హాజరు బహిష్కరించి పాత విధానంలో హాజరు పట్టికలో సంతకాలు చేశారు. ప్రభుత్వ ఆదేశాలను అడ్డుకునేందుకు ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమ బాట వైపు పయనిస్తున్నాయి జిల్లాలో ఏకో ఉపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి ఉదయం 9.15 గంటలకు ఖచ్చితంగా ముఖ హాజరు లేకుంటే సంబంధిత టీచర్ ఆ రోజు సెలవు తీసుకోవాల్సిందే అది కూడా జీతం ఇవ్వని సెలవుగా పరిగణించబడుతుంది. ఈ కారణంగా ఏకో పద్ధతి పాఠశాలలో ఉపాధ్యాయులు నమోదు కాకుంటే ఎంతమేర పాఠశాలలో ఉంటారనేది ప్రశ్నార్థకమే హాజరు పడలేదని ఉపాధ్యాయులు పాఠశాలలను విడిచి వెళితే ఏకో ఉపాధ్యాయ పాఠశాలలోని విద్యార్థులకు పాఠాలు ఎవరు బోధిస్తారు. మధ్యాహ్నం భోజనం ఎలా అమలు చేస్తారని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి తమకు జీతం నిలుపుదలతో కూడిన సెలవుగా ప్రకటిస్తే తామెందుకు ఆరోజు పాఠశాలలో పనిచేయాలని ఉపాధ్యాలంటున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో వైద్యానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగా మారింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒకవైపు వైద్యుల కొరత మరోవైపు తరచు విధులకు గైర్హాజరవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ నిబంధనలు కఠినతరం చేసింది తొలుత ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి బయోమెట్రిక్ ఆధారంగా జీతాలు చెల్లించాలని నిర్ణయించారు అయితే అమలుకు నోసుకోలేదు వైద్యారోగ్య శాఖలో కూడా గురువారం నుంచిముఖ ఆధారిత హాజరు అమలులోకి ప్రభుత్వం తీసుకొచ్చింది ముఖ ఆధారిత యాప్ లోనే బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది అలా కాకుండా నచ్చినట్టు చేయాలని చూస్తే ఇంటికి వెళ్లి పోవడానికి సిద్ధపడాలి మొన్నటి వరకు పి హెచ్ సిల్లో వైద్యులు సిబ్బంది వారికి నచ్చినట్టుగా విధులు నిర్వహించేవారు ఇప్పుడు అక్కడ కూడా విధులకు ఎన్ని గంటలకు వస్తున్నారు ఎన్ని గంటలకు విధులు ముగించుకుని వెళ్తున్నారు తదితర వివరాలు తెలుసుకునేందుకు ఆన్లైన్ అటెండెన్స్‌ను ప్రభుత్వం ఖచ్చితంగా గురువారం నుంచి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది దశలవారీగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు సిబ్బంది బయోమెట్రిక్ ఆన్లైన్ అటెండెన్స్ను పక్కాగా అమలుకు చర్యలు చేపట్టింది అధికారులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ బయోమెట్రిక్ ఆన్లైన్ అటెండెన్స్ పక్కాగా వేస్తే తప్ప నెలాఖరికి జీతభత్యాలు వచ్చే పరిస్థితి లేదని తేల్చి చెప్పింది. ఈ విషయంలో ఏ ఒక్క ప్రభుత్వ శాఖకు ఎసులుబాటు లేదని ప్రభుత్వ కార్యాలయాలు పనిచేసే సమయంలో అధికారులతో పాటు ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా కార్యాలయాల పనివేళల్లో ప్రజలు ఏ పనిపై వచ్చిన వారికి సిబ్బంది అందుబాటులో ఉండి వారి పనులు సత్వరమే చేస్తారనేది ప్రభుత్వ ఆలోచనగా ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు.

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులో వేంకటేశ్వరవీధి, టిఎన్.నాగిరెడ్డివీధిల్లో గడప గడపకు మన ప్రభుత్వం ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న ప్రజాసమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. వీటి పరిష్కారానికి కూడా త్వరగతగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన వారందరికి నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. మూడేళ్ళలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే టిడిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. గడప గడప కార్యక్రమం వల్లవార్డుల్లో ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు.

వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను నిర్వహించిన వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 2

ప్రభాతవార్త :

స్థానిక వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, యోగి వేమన యూనివర్సిటీ ప్రొద్దుటూరు నందు దివంగత నేత డాక్టర్ వై.ఎస్.ఆర్. 13వ వర్ధంతి వేడుకలను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి నాగరాజు నిర్వహించారు. కళాశాలలోని టీచింగ్ సిబ్బంది మరియు నాన్ టీచింగ్ సిబ్బంది వై.ఎస్.ఆర్. చిత్రపటానికి పూలమాలతో ఘనమైన నివాళులు అర్పించారు. కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సి.నాగరాజు మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. ముఖ్యమంత్రిగా ఉమ్మడి రాష్ట్రానికి ఏనలేని సేవచేశారని పదవీకాలం అంతా ముఖ్యమంత్రిగా కాకుండా ఒక సేవకుడిగా పనిచేశారన్నారు. అతను ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, అతను చేసిన మంచి పనులను స్మరించుకున్నారు. ప్రజలకు రాజశేఖర్ రెడ్డి ఒక్క రూపాయి డాక్టరుగానే అందరికీ సుపరిచితులైనారన్నారు. డాక్టరు వై.ఎస్.ఆర్. స్థాపించిన కళాశాలలో మనమంద రము కష్టపడి పనిచేయడం చాలా గర్వంగా వుందని ఆయన కొనియాడారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

స్థానిక సూపర్ బజార్ వీధిలోని నాగులకట్ట వద్దనున్న శ్రీ విద్యా మహాగణపతి యూత్ అసోషియేషన్ 14వ వార్షికోత్సవ సందర్భంగా పదో తరగతి చదువుతున్న మున్సిపల్ విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పరీక్షలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గణపతి నిర్వాహకులు మాట్లాడుతూ జానపాటీస్ దక్ష స్టడీ సెంటర్ నందు ఆగస్ట్ 28 న విద్యార్థులకు పరీక్ష నిర్వహించామని తెలిపారు. ప్రథమ బహుమతి హరిణి రూ.2500, ద్వితీయ జగదీశ్ రూ.2,000, తృతీయ రామ శరణ్య రూ.1000, నాల్గవ, ఐదవ బహుమతి రూ,500లు భవాని, ప్రశాంతిలకు నగదు, రూ.5 వేలు విలువైన ట్యూషన్ ఫీజు ఉచితంగా చెప్పనున్నట్లు వారు తెలిపారు. కాగా మరో ఇద్దరికి కన్సలేషన్ బహుమతులు,మరో 12 మంది విద్యార్థులకు ట్యూషన్ ఫీజులో 50 శాతం రాయితీ ప్రకటించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గణపతి కమిటి నర్సిరెడ్డి, మోహన్, గణేష్, హరీష్, స్టడీ సెంటర్ నిర్వాహకుడు హరి, ఫ్యాకల్టీ లావణ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాధుని ఊరేగింపు

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్డులోని అమీర్ నగర్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం వినాయకున్ని ట్రాక్టర్లో పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ, ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.ఈ వినాయకుని ఊరేగింపులో గుర్రాలతో నాట్యం చేయిస్తూ ప్రత్యేక ప్రదర్శన నిర్వహించడం చూపరులను ఎంతో ఆకట్టుకున్నది. ఈ ఉత్సవం కదిర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురళి, రమేష్, రామకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డా.వైఎస్ఆర్ లేని లోటు తీర్చలేనిది

- నీలి శ్రీనివాసరావు

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

కాంగ్రెస్ దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రేణులు భక్తి పూర్వకంగా నిర్వహించారు. డా.వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కడప పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి డా.వైఎస్. రాజశేఖర్‌రెడ్డి లేని లోటు తీర్చలేనిదని ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో చేశారన్నారు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి రాజీవ్ ఆరోగ్యశ్రీ, మైనార్టీలకు 4% రిజర్వేషన్లు, జలయజ్ఞం పేరుతో అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యం పెంపుదల ఇలా ఎన్నో ప్రజా ఉపయోగకర కార్యక్రమాలు చేశారని కొనియాడారు. ఎప్పటికైనా రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణారెడ్డి, పీసీసీ మెంబర్ చీకటి చార్లెస్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, బీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్యామలా దేవి, బీసీ సెల్ జిల్లా ఛైర్మన్ కుళాయప్ప, ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మన్ గోర్ల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సాదిక్ అలీ, అరుణ, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు వేణుగోపాల్, సూర్యుడు, ప్రసాద్, అబ్దుల్, రసూల్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

వైవీయూలో అప్కాస్ ఉద్యోగులకు పీఆర్సీ, అరియర్స్ అమలు చేయాలి : సీఐటీయూ

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

వైవీయూలో ఆప్కాస్ ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వీసీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన ప్రారంభమైంది. అనంతరం ఆయన మాట్లాడుతూ వైవీయూలో అప్కాస్ ఏర్పడి దాదాపు 2 సంవత్సరాలు అయినప్పటికీ ఇంత వరకు ముగ్గురు చనిపోయినా కార్మికుల కుటుంబాలలో ఒక్కరికి కూడా ఉద్యోగాలు ఇవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు. వేతనాలు చెల్లించని పరిస్థితి అప్కాస్‌లో పనిచేసే అందరికీ కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ ఉద్యోగులను ఆదుకోవాలని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఉపకులపతి తన కార్యాలయం గదిలోకి పిలిపించుకొని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడడం జరిగింది. వారు మాట్లాడుతూ మీ సమస్యను వచ్చే ఈసీ కమిటీ మీటింగ్‌లో పెట్టి అప్రూవల్ చేసి మీకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు. చర్చలు జరిగిన సందర్భంలో రిజిస్ట్రార్ విజయరాఘవ ప్రసాద్‌రావు, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులు శ్రీవారి సుబ్బారెడ్డి, డా.వెంకట సుబ్బయ్య, ఆప్కాస్ నుంచి బయటికి తీసుకొచ్చి యూనివర్శిటీ నేరుగా వేతనాలు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలు దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీజీ అనిల్‌కుమార్ రెడ్డి, రాధాకృష్ణ, రామాంజిరెడ్డి, వీరశివారెడ్డి, నవీన్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, గాయత్రీ, రమణ, నందిని, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ యువజన సంఘం ఆడవారిలో అన్నదానం

చిన్నమండెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బలిజపల్లెలో శుక్రవారం శ్రీ గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాయచోటి - ప్రధాన రహదారి పక్కన షామియానాలు వేసి ఉదయం 12 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామంలోని అన్ని పాఠశాలలకు అన్నం ఆటోల ద్వారా పంపిణీ చేసి విద్యార్థులకు విందు బోజనాన్ని ఏర్పాటు చేశారు. రోడ్డుపై వెళ్లే వాహనాలను ఆపి భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ పాల్గొని నిర్వహించారు.

జన హృదయనేత వైఎస్ఆర్

పులివెందుల రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :

ప్రజల సంక్షేమం, ఉమ్మడి రాష్ట్రాభివృద్ధి కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంధుల ఆశ్రమంలో అన్నదానం : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలిక ఛైర్మన్ వరప్రసాద్, యువ నాయకుడు వైఎస్ అభినవ్‌రెడ్డిల ఆధ్వర్యంలో అంధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిరుపేదలకు వైద్యం, విద్య, ఆరోగ్యం, అందేలా చూసిన ఘనత వైఎస్ఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హఫీజ్, డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మిప్రసన్న, కోడిరమణ, రాజశేఖర్, ప్రసాద్, వీరాంజనేయులు, వెంకట సుబ్బయ్య, సిద్దయ్య, చంద్రమౌలి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపాలెంలో ఆర్బీకే రైతుల సమావేశం

బద్వేలు రూరల్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :

మండల పరిధిలోని అనంతరాజపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా పిఎం కిసాన్ ఇ-కేవైసీ సమయం అయిపోయిన మన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి రైతుల మీద ఆప్యాయతతో వారం రోజులు గడువు పెంచడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం నుండి వచ్చే సహాయాన్ని పొందగలరని, ఇ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని, ఎందుకంటే ఇ-పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం నుండి వచ్చే రాయితీ పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సంబంధిత సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు. శ్రీకృష్ణ దేవరాయ నగర్‌లో అర్ధరాత్రి సంబరాలు.

బద్వేలు, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త :

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజును పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. కోట వీధి, మిద్దెలవారిపాళెం, అబ్బరాతి వీధి, ఎగువ బ్రాహ్మణ వీధికి చెందిన యువకులు, యువత, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని భారీ కేకును కట్ చేశారు. పవన్ కళ్యాన్ రాజకీయంగా ముందుకెళ్ళడమే గాక కాపుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అభిమానులు అన్నారు. దాదాపు 30 కేజీల కేకును అభిమానుల మధ్య కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అదే విధంగా శ్రీకృష్ణ దేవరాయ నగర్‌లో శేఖర్ రాయల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వీరిలో అల్లం కుమార్, సింగసాని శివ, సురేష్, పూల బాబు, బ్రహ్మం, అలీ, వెంగల్‌రావు, సాయి, శివ, నగిరి సాయిరాం, ఆవుల హరీష్, ఆవుల హేమంత్, అనుమల ప్రసాద్, గంగిరెడ్డి వినయ్ మరియు అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ తన సత్తాను చాటడమే గాక నూతన రాజకీయాలకు నాంది పలుకుతారన్నారు. యువతలో పవన్ కళ్యాణ్ పేరు ఎప్పటికీ చెదిరిపోదని వారన్నారు.

పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత : ఎస్ఐ

బ్రహ్మంగారి మఠం, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :

తరచూ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రధాన కూడళ్ళలో అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ఐ విద్యా సాగర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి నందు ఉన్న బస్ షెల్టర్ తొలగించిన స్థలంలో గత కొద్ది నెలలుగా అక్కడ వర్షపు నీరు నిలబడి మఠంకు వచ్చే భక్తులకు, స్థానికులకు ఇబ్బందికరంగా ఉండేది. దీనిని గమనించిన ఎస్ఐ విద్యా సాగర్ బురదమయంగా ఉంటున్న ప్రాంతంలో స్వచ్ఛందంగా ముందుకొచ్చి ట్రాక్టర్‌తో మట్టిని తోలించడం జరిగింది. ఆ ప్రాంతంలో తోపుడుబండ్లతో చిరు వ్యాపారం చేసుకునేందుకు కొంత ఇబ్బందిపడేవారు. అలాగే దుర్వాసనతో, దోమలతో స్థానికులు, భక్తులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీని పై స్పందించిన ఎస్ఐ ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా చేయడంతో స్థానికులు,భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

పిటిఎంలో పవన్‌కళ్యాణ్ జన్మదిన సంబరాలు

పవన్‌కళ్యాన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

మండలంలో పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలసి కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు కందుకూరి సూరి, పార్టీ సలహాదారులు నాగరాజు, మాజీ ఎంపిటిసి సురేంద్ర, జనసైనికులు రాజేష్, పాపన్న, అంజప్ప, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబకలహాలతో ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం రూరల్ మండలలో చోటు చేసుకొంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు రూరల్ మండలం కొత్తవారిపల్లె పంచాయితీ రెడ్డివారిపల్లెకు చెందిన ఆంజినేయులకు తాగుడు అలవాటు ఉండడంతో భార్యభర్తల మధ్య గొడవలు జరిగేవి. దీంతో మనస్థాపంకు గురైన ఆంజినేయులు పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. దీనిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీ కొని మహిళకు తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

లారీ ఢీకొని మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం రాత్రి పట్టణంలో చోటు చేసుకొంది. బాధితురాలి కుటుంబసభ్యుల మేరకు స్థానిక అనపగుట్టకు చెందిన శ్రీరాములు ఆచారి, యశోదమ్మ(50) దంపతులు కుటుంబసభ్యులతో కలసి నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరీగుడికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రోడ్డుపక్కన వెలుతున్న యశోదమ్మను లారీ వెనుకవైపునుంచి వచ్చి ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితురాలిని కుటుంబసభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స చేసిన అనంతరం తిరుపతికి రెఫర్ చేశారు. ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా వినాయక నిమజ్జనం

పెండ్లిమర్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని ద్వారకా నగర్ పగడాలపల్లె, చెర్లోపల్లె, చింతవాడ్ల పల్లె, మర్రిమాకులపల్లె, నాగయ్యపల్లె, గోపరాజు పల్లె తదితర గ్రామాల్లో శుక్రవారం వైభవంగా వినాయక స్వామి నిమజ్జనం వైభవంగా జరిగింది. భక్తులు పాల్గొని స్వామి వారికి ఊరేగింపు నిర్వహించారు. బానా సంచాలతో దప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ఘనంగా నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని రూ.1.65లక్షలకు పెద్ద పుల్లారెడ్డి దక్కించుకున్నారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్ఆర్

ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్ఆర్ చిరస్మరణీయుడని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, జడ్పీటీసీ రమాదేవిలు పేర్కొన్నారు. వైఎస్ఆర్ 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల రథసారథి, పేదల ఆశాజ్యోతి, బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అయిన దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి బాటలో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తూ ఆదర్శ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారన్నారు. మండలంలోని కోణంపేట, పందిళ్లపల్లె, దిన్నెపాడు, నరసింహరాజుగారిపల్లె, కస్తూరిరాజుగారిపల్లె గ్రామం, చాగలగుట్టపల్లెలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షులు సమరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచులు వెంకట నారాయణరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, గంగమ్మ ఆలయ ఛైర్మన్ నరసింహారెడ్డి, ఉప సర్పంచులు వేమిరెడ్డి రాజారెడ్డి, రాజబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాన్‌బాషా, వార్డు మెంబర్లు సైమన్, బసయ్య, వైఎస్ఆర్‌సీపీ నాయకులు సెల్వరాజ్, రవి ఆచారి, శంకర్‌రెడ్డి, తోపిరెడ్డి గోపాల్‌రెడ్డి, అలీబాషా, కార్తీక్, గంగిరెడ్డి, మల్‌రెడ్డి, ఖాజాపీర్, నాగముని, నబీ, సాహెబ్, దస్తగిరి, శివమల్ల నాయుడు, నాగేంద్రబాబు, ఇస్మాయిల్, లక్ష్మిరెడ్డి, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, బాబ్‌జాన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో వైభవంగా వినాయకుని ఊరేగింపు

గుర్రంకొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

వినాయకచవితిలో భాగంగా శుక్రవారం గుర్రంకొండలో వినాయకుని ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండీ మధ్యాహ్నంవరకూ పూజలు, అభిషేకాలు నిర్వహించి కొత్తపేటలోని వినాయకస్వామి, బలిజగడ్డలోని వినాయకస్వామి, ఇంధిరమ్మకాలనీలోని వినాయకస్వామి, హరిజనవాడలోని వినాయకస్వామిలను గుర్రంకొండలోని ప్రదాన మాడవీధులలో ఊరేగింపు చేసి సాయంత్రం 6గంటల ప్రాంతంలో నిమజ్జనం చేశారు. యువకులు ఉత్సాహంతో డ్యాన్సులతో హోరెత్తించారు. పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చిసంబరాలు జరుపుకొన్నారు. రంగులు చల్లుకొని యువకులు ఉత్సాహం, బళ్ళారి డ్రమ్స్‌తో డ్యాన్సులు హోరెత్తాయి. మూడవరోజున గుర్రంకొండలో ఎన్నడూ లేనంతగా ఊరేగింపు గావించి సంబరాలు జరుపుకోవడం ఇదే ప్రథమం. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిటి కళాశాలలో డిగ్రీ అడ్మిషన్లకు గడువుపెంపు

ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

బిటి ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ ప్రవేశానికి అడ్మిషన్లు గడువును ఈనెల 10వరకు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ సప్లమెంటరీ ఫలితాలు విడుదలైన సందర్భంగా ఈ అవకాశాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఓఎంఎడిసి ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు. విద్యార్థులు హాజరు నమోదు తప్పని సరిగా ఉంటుందన్నారు. నూతన అడ్మిషన్లు పెరిగేందుకు కళాశాల పూర్వవిద్యార్థులు, అధ్యాపకులు కృషి ఎంతో అవసరమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.వెంకటశివారెడ్డి, అద్యాపకులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాధుడు

బద్వేలు రూరల్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :

స్థానిక ఐలమ్మ కాలనీ నందు గణనాధుడు 9 రోజుల పాటు ప్రత్యేక పూజలను అందుకోవడం జరుగుతుందని స్థానిక ఐలమ్మ కాలనీ ప్రజలు తెలిపారు. ఈ గణనాధుడి విగ్రహానికి సీపీఎం పార్టీ నాయకులకు ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారి అశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ స్వామివారిని ప్రతి యేటా అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించేవారమని, అయితే రెండేళ్లుగా కోవిడ్ కారణంగా ఉత్సవాలు వైభవంగా నిర్వహించలేకపోయామని, ఈ ఏడాది కన్నుల పండువగా స్వామివారిని కొలువుదీర్చి స్వామివారికి ప్రత్యేక పూజలు మరియు స్వామివారి వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలచే పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఖాదర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

కొండాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :

మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం కొండాపురంలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మండలాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, కొండాపురం పట్టణ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, అల్లం సత్య, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే రేగడిపల్లెలో వైఎస్ఆర్ విగ్రహానికి మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచి తదితరులు నివాళులర్పించారు. అలాగే కోడూరు ఎంపీటీసీ రామమునిరెడ్డి దివంగత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమర్రి సత్యనారాయణరెడ్డి, చౌటపల్లె జగదీశ్వర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు జరగకుండా చర్యలు తీసుకొని న్యాయం చేయండి

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

తమకు న్యాయం చేయాలని తమ భూమిలో అక్రమ కట్టడాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తుపాకుల ప్రసాద్ కోరారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ ఎస్సీ కాలనీలో తాను నివాసం ఉంటున్నానని తెలిపారు. రంగసముద్రం గ్రామ పొలం సర్వే నెంబర్ 1100/1-బిలో 90 సెంట్లు భూమి ఉందని తెలిపారు. అయితే ప్రభాకర్‌రెడ్డి, రమణ మరో 50 మంది వారి అనుచరులు కలిసి నేను గ్రామంలో లేని సమయంలో నా పొలంలోకి వారు అక్రమంగా ప్రవేశించి జేసీబీ, దోజర్లతో భూమిని చదును చేస్తున్నారని తెలిపారు. వారిని నిలదీయగా ఈ భూమి మాది, నీకు దిక్కున్నచోట చెప్పుకో అని దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 145 సెక్షన్ అమల్లో ఉందని తహసీల్దారుకు ఆర్డీవోకు తెలియజేశామని స్పందించడం లేదని, ఎస్సై, సీఐని కూడా కలిశానని ఎవరూ కూడా తమకు న్యాయం చేయలేదని తెలిఎపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయ

నిరుపేదలపాలిట పెన్నిధి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి : ఎంపిపి

పెద్దమండ్యం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

నిరుపేదలపాలిగ పెన్నిధి సంక్షేమ పథకాలధీరుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేర్‌రెడ్డి వర్ధంతిని శుక్రవారం ఎంపిపి పూర్ణచంద్రికా రమేష్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. పెద్దమండ్యం బస్టాండ్ కూడలిలో వైఎస్ విగ్రహా నికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి కన్న కలలను వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సాకారంచేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని కొనియాడారు. మండలంలోని గర్భవతులకు పండ్లు, పాలు, స్వీట్లు అందించా రు. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌బాషా, బయ్యారెడ్డి, గంగులమ్మ, విశ్వనాధరెడ్డి, చాంద్‌బాషా, ఎంపిటీసీ ల రుక్మాంగదరెడ్డి, జయరాం, గీతారామిరెడ్డి, రవితేజ, గుర్రంచంద్ర, కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌వల్లి, కోసూరి రామక్రిష్ణా, కేశవ, వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

గుర్రంకొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండల కేంద్రమైన గుర్రంకొండలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక బస్టాండులో జెడ్‌పిటిసి ముక్తియార్ అలీఖాన్, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, గుర్రంకొండ సచివాలయంలో సర్పంచ్ డి. జమీర్‌అలీఖాన్,ఎంపిటిసి ఖధీర్ అధ్వర్యంలో నిర్వ హించారు. వర్ధంతి సంధర్భంగా దివంగత నేత డా. వైఎస్ఆర్ వర్ధంతి సంధ ర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి నక్కా చంద్రశేకర్, మండల ఆర్‌బికె అధ్యక్షులు జయ చంద్రారెడ్డి, ఆర్‌బికె డైరెక్టర్ మురాషావలి, నూర్, నాయిని శివశంకర్, విశ్వనాధ్, మురళీ కృష్ణ, రెడ్డిభాష తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెండవరోజు కొనసాగిన ఎల్ఐసి దీక్షలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 2 ప్రభాత వార్త:

ఎల్ఐసి ఏజెంట్లు డిమాండ్లను పరిషరించాలని లీయాఫి జేఏసి ఆధ్వర్యం లో నిరవధిక దీక్షలు రెండవరోజు కూడా కొనసాగాయి. ఆసంఘ అధ్యక్షులు జివి. రమణ, కార్యదర్శి చెక్కా రామ్మోహన్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 66సంవత్సరా లుగా ఎల్ఐసి సంస్థ అభివృద్ధి కోసం ఏజెంట్లు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అయితే సంస్థ యాజమాన్యం డిమాండ్లను పరిష్కరించడంలో వెనకంజు వేస్తున్నారన్నారని తమ డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా కోరారు. కార్య క్రమంలో లీయోఫి, జేసేసి నాయకులు సి.రాజారెడ్డి, వెంకటమరణారెడ్డి, శ్రీనివాసులునాయుడు, ప్రకాష్, చంద్రశేఖర్‌రెడ్డి, శేషాద్రిరావు, ప్రసాద్, హరి ప్ర సాద్, మధుసూదన్, వెంకటేష్, నాగరాజు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

పిటిఎంలో ఘనంగా వైఎస్ వర్ధంతి

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

దివంగత మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతి పిటిఎం బస్టాండు వద్ద శుక్రవారం వైసిపి నాయకులు, కార్యకర్తలు కలసి ఘనంగా వర్ధంతి వేడుకలు జరుపు కొన్నారు. ముందుగా వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైసిపి నాయకులు, కార్యకర్తలు కలసి రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అనంతరం ఎంపిపి మహమ్మద్ మాట్లాడుతూ మహానేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శివన్న, ఆర్‌బికె భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ సుబ్రమణ్యంరెడ్డి, వైసిపి నియోజకవర్గ మహిళా కన్వీనర్ అనితా చక్రవర్తి, సర్పంచ్‌లు సుబ్బిరెడ్డి, శంకర్, పూలగిరీష్, భాస్కర్‌నాయుడు, శ్రీదేవి రామక్రిష్ణ, అనసూయ అమర నాథ్‌రెడ్డి, చెరువు నరసమ్మ, లోకేష్‌రెడ్డి, జక్కల రామాంజులు, నారాయణ ండ్రి, రహ మతుల్లా, ఎంపిటిసిలు కార్యం చంద్ర, నాగార్జునరెడ్డి, సయ్యద్‌బాషా, కిట్టన్న, ఉత్తన్న, ఆనందరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వైసిపి నాయకులు సాదిక్‌బాషా, కుంచె శ్రీనివాసులు, వెంకటరెడ్డి, ఆమంచి శ్రీని వాసులు, ఎంఎన్.వెంకటరమణ, వాట ర్‌షెడ్ చైర్మెన్‌లు శ్రీనివాసులురెడ్డి, రఘు నాథ్‌రెడ్డి, గౌస్‌ఫీర్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

దివంగతనేత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 13వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. తట్టివారిపల్లె వద్ద ఉన్న వైఎస్.విగ్రహానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేసి వైఎస్.చేసిన సేవలను కొనియాడారు. సిటిఎం క్రాస్‌రోడ్డు, నిమ్మనపల్లె, రామసముద్రం, రూరల్ మండలాల్లో వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాల వేసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్‌విండో అధ్యక్షులు దండు కరుణాకర్‌రెడ్డి, ఉదయ్ కుమార్, తట్టి శ్రీనివాసులురెడ్డి, ఎస్ఎ.కరీముల్లా, బొమ్మాడి రామక్రిష్ణారెడ్డి, నారెం సోమశేఖర్‌రెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, ఆంజినేయులు, పార్థసారధి, వెలుగు చంద్ర, పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జన వేడుకలు

ములకల చెరువు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలను శుక్రవారం నిమజ్జన కార్యక్రమం వైభవం గా నిర్వహించారు. ఉదయం మహిళ లు, ప్రజలు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి వినాయకుడి విగ్రహాలను నిమ జ్జనం నిమిత్తం పలు వాహనాల్లో విగ్రహాలను వీధుల్లో ఊరేగింపు నిర్వహిం చారు. మూడు రోజుల క్రితం నెలకొల్పిన విగ్రహాలను ఆదివారం గ్రామాల సమీపంలోని చెరువుల్లో కుంటల్లో నిమజ్జనం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం

దువ్వూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

మండలంలోని దువ్వూరు, చల్ల బసాయి పల్లె వద్ద, కానగూడూరు వద్ద శుక్రవారం ఘనంగా వినాయకుడి నిమ జ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన దువ్వూరులోని విన్నా యక విగ్రహాలు ట్రాక్టర్లలో బయలుదేరి కేసీ కెనాల్‌లో నిమజ్జనం చేశారు. అలాగే చల్లబసాయిపల్లె వద్ద రిజర్వాయర్‌లో పలు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్య క్రమాలు చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఎస్సై కేసీ రాజు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

రాజంపేట పట్టణ పరిధిలోని రాంనగర్‌లో వినాయక నిమజ్జనం సందర్భంగా మొఘల్ మాభాష (30) అనే యువకుడు మృతి

సంక్షేమ ఫలాల సృష్టికర్త వైఎస్ఆర్

– వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర..

తంబళ్లపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి సంక్షేమ ఫలాల సృష్టికర్త వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర కొనియాడారు. శుక్రవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు, క్రాస్ రోడ్డులో ఆయన విగ్రహానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చరిత్రలో నిలిచిపోయే పథకాలు ప్రజలకు అందించి దేశంలోనే ఆదర్శ ముఖ్య మంత్రిగా నిలిచినట్లు చెప్పారు. నేడు ఆయన కుమారుడు వైఎస్.జగన్ మోహన ్‌రెడ్డి తండ్రికి మించిన తనయుడుగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో ప్రజల మనసు లో చెరగని ముద్ర వేసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన సూయ నారాయణరెడ్డి, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, రాష్ట్ర పద్మశాలి సంఘ డైరెక్టర్ సురేంద్రనాథ్, సర్పంచులు నీలూఫర్, శ్రీనివాసులు, ఎంపీటీసీలు కరీం, సరోజమ్మ, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని, సురేంద్ర, మల్లయ్య, కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఎర్రగుండ్ల పల్లి శివారెడ్డి, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన పవన్ కళ్యాణ్‌కే సాధ్యం

– సీనియర్ జనసేనాని ఎద్దుల నరసింహులు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

నేటి దుర్మార్గపు పాలన పోయి అవినీతి రహిత పాలన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ మండల జనసేనాని ఎద్దుల నరసింహులు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం తంబళ్లపల్లె మండల కేంద్రంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీదేనని అధినేత పవన్ కల్యాణ్ చక్రం తిప్పడం ఖాయమన్నారు. అదే విధంగా పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు నా సేన – నా వంతు కార్యక్రమానికి విశేష స్పం దన లభించింది. పలువురు స్వచ్ఛందంగా జనసేన పార్టీకి ఉదారంగా విరాళాలు అందజేయడం విశేషమన్నారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, మండల ఉపాధ్య క్షులు కోటలో సురేష్, బండి మురళీకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మనోహర్, అప్రఫ్, కార్యదర్శి కాశెట్టి శంకర్, కిశోర్, జన సైనికులు పాల్గొన్నారు.

ములకలచెరువులో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

ములకల చెరువు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

ములకల చెరువు మండలంలో దివం గత ముఖ్యమంత్రి డా.వైఎస్. రాజ శేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిని వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు జరుపు కున్నా రు. ములకల చెరువు మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ వద్ద వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ దేశంలోనే గర్వించదగ్గ ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఏపీని పాలించిన ఘనత వైఎస్.రాజ శేఖర్‌రెడ్డికి దక్కిందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఆయన నిలిచా రన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. తండ్రి ఆశయాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తూ ప్రజా మన్ననలఉ పొందుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల ఎంపీపీ సాయిలీలా ఉమామహేశ్వర్, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రజిని, సురేంద్ర యాదవ్, ములకల చెరువు సర్పంచుల సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచులు సంధ్యారాణి, జనార్ధన్‌రెడ్డి, జయచంద్ర కుమార్, మహబూబ్‌బాషా, సునీత, సుదర్శన్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, కోనంగి మంజుల, రామనాథం, రహమత్‌బీ, కృష్ణమూర్తి, కేశవరెడ్డి, చక్రపాణి నాయుడు, ఎంపీటీసీలు వెంకట రమణారెడ్డి, ఆయుషాచాంద్‌బాషా, కృష్ణప్ప, రఫీ, వైకాపా నాయకులు, మాజీ సర్పంచ్ రవీంద్రారెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు సిద్దారెడ్డి, టంగుటూరు విశ్వనాథ్, రాయస్వామి దేవాలయం ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి, సింగల్ విండో మాజీ ఛైర్మన్ సదాశివప్ప, మాజీ వార్డు మెంబర్ రెడ్డి మౌలాలి, సూరి, సుందర్‌రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

ములకల చెరువు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్య క్షులు, సినీ హీరో పవన్ కల్యాణ్ 51వ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ముల కల చెరువు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ములకల చెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ములకల చెరువు మండల జనసేన పార్టీ అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నాయకులు, కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆర్ట్ డైరెక్టర్ సాయి సురేష్, అనిల్, కిరణ్, లక్ష్మీపతి, రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి వైఎస్ఆర్

దువ్వూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేదల ఆశాజ్యోతి అని ఆయన చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల మనసులోఉన్నాయని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక 3రోడ్ల కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 13వ వర్ధంతి సందర్భంగా వైకాపా నాయకులు మండలంలోని వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, స్వామి, శంకర్‌రెడ్డి, జిలానీబాషా తదితరులు పాల్గొన్నారు.

స్థల వివాదంలో ఘర్షణ ...ఒకరికి గాయాలు

బద్వేలు, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :

బద్వేలులో స్థల వివాదాలు తగ్గుముఖం పట్టాయని, నకిలీలపై వేటు వేశామని అధికారులు అనుకుం టున్నారు తప్ప ఎక్కడో ఒక చోట ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. నకిలీ పట్టాలపై అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోకపోగా నామమాత్రంగా తీసుకున్న చర్యల వల్ల ఘర్షణలు జరుగుతున్నాయి. శుక్రవారం అలాంటి సంఘటనే బద్వేలులో చోటుచేసుకుంది. చెన్నంపల్లె రెవిన్యూ సర్వే నెంబర్ 1773 లో వీరాంజనేయులు అనే వ్యక్తి తన స్థలాన్ని చూసేందుకు వెళ్ళాడు. కానీ ఆ స్థలంలో నకిలీలు, అసలు లబ్దిదారుల మధ్య గొడవ జరగడంతో వీరాంజనేయులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరాంజనేయులును చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు బద్వేలు నుండి కడపకు తరలించారు. బద్వేలు ప్రాంతంలో నకిలీ పట్టాలు రాజ్యమేలుతున్నాయని, సరైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం కావడం వల్లే తరుచుగా ఇలా జరుగుతున్నాయని పలువురు మండి పడుతున్నారు. అంతే కాకుండా అధికారులు పూర్తిస్థాయిలో ఉక్కుపాదం మోపకుండా కొద్దిపాటి చర్యలే నేడు ఘర్షణకు తావు తీస్తున్నాయని పలువురు మండి పడుతున్నారు. సర్వే నెంబర్ 1773 లో ఘర్షణే దీనికి నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు నకిలీ పటా ్టలపై దృష్టిపెటా ్టలని పలువురు

ఆర్టీసీ ప్రగతి ప్రదాత వైఎస్ఆర్..

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఆర్టీసీని ప్రగతి పదం వైపు నడిపించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డిదేనని ఏపీఎస్ ఆర్టీసీ కార్పొ రేషన్ ఛైర్మన్ ఎ.మల్లికార్జునరెడ్డి, వైసీపీ నాయకులు అహ్మద్ బాషాలు అన్నారు. దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ది ప్రజా ట్రాన్స్‌పోర్ట్ అపార్ట్‌మెంట్ (పీటీడీ) వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం పీడీటీ వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఆర్టీసీ కోసం వైఎస్ఆర్ ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. సీఎం జగన్ తన తండ్రి బాటలోనే పయనిస్తున్నా రని పేర్కొన్నారు. ఉద్యోగస్తులు అందరూ ఆర్టీసీ కోసం పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఈడీ గోపీనాథ్‌రెడ్డి, డిపో మేనే జర్ దిల్లేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు చిరంజీవిరెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహానేత వైఎస్ఆర్‌కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి దివంగత నేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని ఆయన విగ్రహ నికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వై.ఎస్ రాజ శేఖర రెడ్డి ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా, నాలుగు పర్యాయాలు పార్లమెంట్ సభ్యుడిగా, రెండు పర్యాయాలు పీసీసీ అధ్యక్షుడిగా, రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికై సంక్షేమ పథకాల ద్వారా పేదల పక్షపాతిగా నిలిచి అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి ఇర్ఫాన్ భాష వైసిపి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి వైసీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, గౌస్ యాకోబు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారణజన్ముడు డాక్టర్ వైయస్ఆర్ : ఎమ్మెల్సీ రామేష్‌నాయుడు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజ శేఖరరెడ్డి కారణజన్ముడు అని ఎమ్మెల్సీ ఆర్ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ 13వ వర్ధంతి సందర్భంగా నియో జకవర్గ కేంద్రమైన ప్రొద్దుటూరు పట్టణం లోని మైదుకూరు రోడ్డు, మునిసిపల్ కార్యాలయంలోని రాజశేఖరరెడ్డి విగ్రహాలకు కొత్తపల్లి సర్పంచ్ శివ చంద్రారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిదీన్ కౌన్సిలర్లు వైయస్ మహమూద్ గౌస్ షేక్ మునీర్‌లతో కలిసి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి వారి అభివృద్ధికి కృషి చేసిన మహా మనిషిని కొనియాడారు ఆరోగ్యశ్రీ ద్వారా అనేక మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఆరోగ్య ప్రదాతగా కొలువబడుతున్నారనడంలో అతిశయోక్తి లేదన్నారు. అనం తరం కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 2వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు హర్ష వర్ధన్ రెడ్డి, షేక్ నిజాం దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి, వాసు, అశోక్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నం మాత్రమే సంతృప్తినిస్తుంది

సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ప్రతి మనిషికి ఏ సహాయము కడుపు నింపదని అన్నము మాత్రమే సం తృప్తిని ఇస్తుందన్న ఆలోచనతో అన్న దాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీమాంధ్ర బిసి సంక్షేను సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు వినాయక చవితి సందర్భంగా టౌన్ బ్యాంకు సమీపంలో వెలసిన వినాయక మండపం దగ్గర శుక్రవారం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో చందాల రూపంలో సహాయాన్ని కోరు తున్న నేపథ్యంలో ప్రతి మనిషికి అన్నము మాత్రమే సంతృప్తినిస్తుందని తలంచి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు ఇప్పటికే ప్రొద్దుటూరు పట్టణంలో ఐదు వార్డులలో వినాయక మండపాల సమీపంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించి నట్లు తెలిపారు 13వ వార్డు అంటే తనకు సొంత వార్డు కన్నా అభిమానం అన్నారు ఎప్పుడు ఏ సహాయం కోరిన తాను ముందుంటానని హామీ ఇచ్చారు.

వైయస్ఆర్‌కు నివాళి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

సంక్షేమ ప్రదాత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భం గా స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి కమల్ భాష మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ చైర్మన్ ద్వార్శల భాస్కర్ రెడ్డి వైసీపీ నాయకులు మీగడ చంద్రశేఖర రెడ్డి బాలయువ నాయకులు ద్వార్శల గురు నాథరెడ్డి పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు స్వర్గీయ డాక్టర్ వైయస్ఆర్

30వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి మీగడ చంద్రశేఖర్‌రెడ్డి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన మైనారిటీ వర్గాల అభ్యు న్నతి కోసం రైతు సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో చిరస్మరణీయుడుగా నిలిచిన డాక్టర్ వైయస్సార్ నిలిచారని 30వ వార్డు వైసిపి ఇంచార్జ్ మీగడ చంద్ర శేఖర్ రెడ్డి కొనియాడారు శుక్రవారం డాక్టర్ వైఎస్ఆర్ 13వ వర్ధంతి సందర్భంగా స్థానిక 30వ వార్డులో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ వార్డు ఇన్చార్జి మీగడ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ సేవలు మరువ లేనివని ఆయన పేర్కొన్నారు. కార్య క్రమంలో వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల వద్ద సుడిగాలి పర్యటన చేసిన ప్రసాద్‌బాబు

రాయచోటి, సెప్టెంబర్ 2ప్రభాతవార

సీపియస్‌ను వెంటనే రద్దు చేయాలి

బి.కొత్తకోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సీపీయస్‌ను వెంటనే రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని తీసుకురావాలని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన బి.కొత్త కోట మండలంలో పర్యటించారు. బి.కొత్తకోటలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యా యుల సీపీయస్ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు చేపట్టే పోరాటంలో తాము ముందుంటామన్నారు. ప్రజా స్వామ్య దేశంలో సమస్యలు పరిష్కారం కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టడం సహజంగా జరిగేదే అన్నారు. అయితే ప్రభుత్వం సమస్యలను పరిష్క రించడానికి శ్రద్ధ చూపకుండా అణచివేతకు దిగడం దారుణమన్నారు. ఉద్యోగ ఉపాధ్యా యులకు భద్రత కల్పించాల్సిందిపోయి అభద్రతాభావాన్ని, భయాందోళ నను కలిగించడం ప్రభుత్వానికి, పాలకులకు మంచిది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం సీపీయస్ సమస్యలను 11రోజుల్లోగా పూర్తిగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలల విలీనం తర్వాత అత్యధిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం కొత్త డీఎస్సీని ప్రకటించి ఉపాధ్యాయ నియామకాలను చేపట్టి ఉపా ధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జూనియర్ లెక్చరర్ పోస్టులు, డైట్ లెక్చరర్ పోస్టులు, ప్రిన్సిపాల్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో అసోసియేట్ ప్రొఫెసర్, సీనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. మోడల్‌స్కూల్స్, కస్తూరిబా స్కూల్స్, గురుకుల పాఠశాలల్లో రెగ్యులర్ అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులు చాలా వరకు ఖాళీలు ఉన్నాయని, వీటన్నింటినీ భర్తీ చేయడానికి సమగ్రమైన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.భాస్కర్‌రెడ్డి, అసోసియేట్ సెక్రటరీ కె.హేమలత, బి.కొత్తకోట మండల ప్రెసిడెంట్ ఎస్.అంజాద్, జనరల్ సెక్రటరీ ఎస్.నీలేష్, కోశాధికారి బి.మల్లికార్జునతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన అధినేత జన్మదిన వేడుకలు

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో జన సేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు బద్వేలు జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు నందకిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పోరుమామిళ్ళ పట్టణంఓ దాదాపు 350 మంది జన సైనికులం కలసి రక్తదానం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టమన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చేస్తామని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ లోటు లేకుండా చూస్తారని, ప్రజలు కూడా పవన్‌కళ్యాణ్‌కు ఒక అవకాశం ఇచ్చే విధంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్ చిరస్మరణీయులు

గాలివీడు, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ సంస్కరణలు ప్రవేశ పెట్టిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిరస్మనీయులని మండల పరిషత్ ఉపాధ్యక్షులు యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో వైఎస్సార్ విగ్రహనాఇకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో పేదల ఆరోగ్య మెరుగు కోసం 108, 104, ఆరోగ్యశ్రీ వంటి వినూత్న పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. అలాగే గోరాన్ చెరువు గ్రామంలోని బిసి కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె. ఖాదర్ మొహిద్దీన్, ఎంపిటిసి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి చిన్నరెడ్డి, వైకాపా నాయకులు వేణుగోపాల్, పరశురాం, సుబ్బారెడ్డి, వెంకట శివారెడ్డి, నిజాముద్దీన్, నరసారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, వెంకట్రాది, సుధాకర్ రెడ్డి, భయ్యారెడ్డి, కృష్ణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైయస్ఆర్

రాజుపాళెం, సెప్టంబర్2, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖరరెడ్డి దేశానికే ఆదర్శ ముఖ్యమంత్రి గా నిలిచాడని మండల ఉపాధ్యక్షులు యస్.ఏ.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వైయస్ఆర్ వర్ధంతి నిర్వ హించి,ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ప్రజా ప్రతినిధులు,అధికారులు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా యస్.ఏ.నారాయణరెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ లేని లోటు మన తెలుగు ప్రజలకు తీరనిలోటన్నారు. ఆయన పాలనలో అన్ని వర్గాలవారికి, అన్నిరంగాలకు మేలు జరిగేవిదంగా ఎన్నో సంక్షేమ పథకాలు, సంస్కరణలు తెచ్చారని, రైతులకు ఉచిత విద్యుత్, ఋణమాఫి, ఆరోగ్యశ్రీ, 108 పథకం, యువత విద్యకు ఫీజురియంబర్స్‌మెంటు, జలయజ్ఞం, డ్వాక్రా మహిళ లకు సున్నావడ్డీ వంటి పథకాలు ఎన్నో తెచ్చి తెలుగువారి మన్ననలు పొందారన్నారు. ఆయన మనమధ్యన భౌతికంగా లేకపోయినా తెలుగావారందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని,ఇతర రాష్ట్రాలకు ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచాడని అటువంటి నాయకుడు మన కడప జిల్లావాడు కావడం ఎంతో గర్వకారణం అన్నారు. సమావేశంలో అజెండాలేదు, ఎటువంటి చర్చ, తీర్మాణం లేకుండా కేవలం వైయస్ఆర్ వర్ధంతి నివాళులతో ముగిసింది. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారి,మండల ఉపాధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, తాసిల్దార్ ఇందిరారాణి, ఎంపిడిఓ సయ్యద్‌హుస్నీషా, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు అన్నిశాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

రాజుపాళెం, సెప్టంబర్2, ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యం అనే ఈరోజుల్లో పౌష్టికాహారంతో ఆరోగ్యం పొందవచ్చని, గర్భ వతులు, తల్లులు, చంటిపిల్లలు అంగన్‌వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవటం అక్కడ అందించే పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యవం తులుగా ఉండాలని జమ్మలమడుగు సిడిపిఓ రాజేశ్వరిదేవి అన్నారు. మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలను అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ గర్భ వతులు, తల్లులకు, చిన్నపిల్లలకు ప్రభుత్వం అందించు పౌష్టికాహారం వలన కలిగే లాభా లు వివరించారు. కార్యక్రమంలో కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

వృద్ధులకు బట్టలు వితరణ

బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలోని అనాథ వృద్ధులకు ద్రాక్ష నిత్యప్రనతి జన్మ దినోత్సవం పురస్కరించుకొని పిఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెసల నాగరాజా చేతుల మీదుగా చీరెలు, పంచలు, టవళ్ళు వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం పెసల నాగరాజా మాట్లాడుతూ అనేక కారణాలతో ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు చేయూతనివ్వడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ఓలేటి సురేంద్ర కుమార్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ యాదాళ్ళ సుదర్శన్, ఆశ్రమం మేనేజర్ పిడతల రవి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ 13వ వర్ధంతి

కాశినాయన, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:

మండలంలోని అనంవారిపల్లి సర్కిల్‌లో, వరికుంట్ట గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా మండల వైసిపి నాయకులు, అభిమానులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి మనకు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి చిరకాలంగా నిలిచిపోయే విధంగా పలు అభివృద్ధి కార్య క్రమాలు ఎన్నోచేశారని కొనియాడారు. వారి అకాల మరణం తరువాత వారు చేసిన అభివృద్ధి మనం ఎప్పుడు మరువలేకుండా ఉన్నా మన్నారు. తన అకాల మరణం తరువాత వారి కుమారుడైన వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కూడా ముఖ్య మంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపు తున్నారని వారి కుటుంబానికి ఎప్పటికి తోడ్పడుతూ వారు చేసిన మేలు మరువ లేక మనందరం కలిసికట్టుగా వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మరోక సారి గెలిపించుకునే బాధ్యత మనఅందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు గురుబ్రహ్మం, కోడుగుడ్ల పాడు సర్పంచ్ బాలగుర్రయ్య, ఎంపి టిసి వెంకటసుబ్బయ్య ఆచారి, ప్రభాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని వైఎస్సార్ విగ్రహాలకు వైసిపి నాయకులు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ఆహార కమిషన్ చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపిపి సి. బాష, రంగసముద్రం సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు, చిత్తా బ్రదర్స్‌ల ఆధ్వర్యంలో పేదలకు 100 దుప్పట్లు, పేట్లు పంపిణీ చేశారు. అదే విధంగా డీలర్ల ఆర్గనైజేషన్ 100 చీరలు పంపిణీ చేసి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సేవలు అందించి ప్రజల గుండెల్లో చిలిచారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, ఎంపిటిసి కల్వ కూరి రమణ, టేకూరుపేట సర్పంచ్ రమణారెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

విద్యార్థులు చిన్నతనం నుండి తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలి

- ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ బయ్యారెడ్డి

రాయచోటి, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:

రాయచోటి కొత్తపేటలోని ఎస్.వి. విద్యా మందిర్ ప్రాంగణంలో సన్‌రైజ్ స్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వినాయక స్వామి మండపాన్ని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు బయ్యారెడ్డి, సాంబశివారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ బయ్యాఎడ్డి మాట్లాడుతూ వినాయక స్వామి తన తెలివితేటలతో తల్లిదండ్రులను పూజించి వారిని మెప్పించాలన్నారు. దేవుళ్లు తల్లిదండ్రుల రూపంలో వస్తారని, చదువు నేర్పే గురువులను గౌరవించాలని విద్యార్థులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ దేవుడి మీద భక్తితో పాటు బాధ్యత కలిగి ఉండాలని సన్‌రైజ్ స్కూల్ డైరెక్టర్ సుధా కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రటరీ నాగేంద్ర, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పుల్లంపేటలో వైఎస్ఆర్ వర్ధంతి

పుల్లంపేట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైతుబాంధవుడు డాక్టర్ వైఎస్ఆర్ అంటూ ఘనంగా నివాళ లర్పించిన వారిలో మండల పరిషత్ అధ్యక్షులు ముద్దా బాబుల్‌రెడ్డి, తిప్పాయ పల్లె రామనాథం, అనంతయ్యగారిపల్లె కుమార్‌రెడ్డి, సయ్యద్ ముస్తాక్, సిద్ధారెడ్డి, పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి, ఇంకా మండలంలోని పలువురు వైఎస్ఆర్‌సిపి శ్రేణులు కలిసి నివాళులరి ప్పించారు. రైతుబాంధవుడిగా రైతుల హృదయాల్లో వైఎస్ఆర్ చిరస్థాయిగా నిలిచారని ముద్దా బాబుల్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. కార్య క్రమంలో మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్భుత నేత.. మరువలేని మీ సేవలు : తోట శివసాయి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని టోల్‌గేటు సమీపంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఘనంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో ఘనంగా వైఎస్ వర్ధంతి వేడుకల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు ఉపసర్పంచ్ తోట శివసాయి పేర్కొన్నారు. దేశ చరిత్రలో పేదల కోసం పనిచేసి మహానేతగా గుర్తింపు పొందిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆయన అన్నారు. అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో రైల్వేకోడూరు నియోజకవర్గం ఆత్మీయ అనుబంధాన్ని కలి ప్పించిందని, మండలంలోని అనంత రాజుపేటలో ఉద్యాన కళాశాల నిర్మాణం చేయడంలోను ఆయన కృషి మరువ రానిదని, చనిపోయే చివరివరకు రాజశేఖర్‌రెడ్డి స్మృతులతో ఆత్మీయసేవ చేస్తా మని వారు అన్నారు. అనంతరం వైసిపి కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఇక సెలవయ్యా... గణపయ్య!

బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో గత 3 రోజుల పాటు పలు వార్డులలో ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఇక సెలవయ్యా... గణపయ్యా! అంటూ మున్సిపాలిటీ పరిధిలో 70 శాతం పైగా విగ్రహాలను నిమజ్జనం చేశారు. తెలుగు గంగ కాలనీలో స్వామివారి వద్ద 3 రోజుల పాటు ఉంచిన లడ్డు ప్రసాదాన్ని బి.మఠం మండల సహకార బ్యాంక్ ఛైర్మన్ నేలటూరు సుబ్బారెడ్డి 50 వేల రూపాయలతో సొంతం చేసుకోగా, మున్సిపాలిటీలోని కొండారెడ్డి వీధిలో ఒక లక్షా 15 వేల రూపాయలతో స్వామివారి లడ్డును బత్తలపల్లె వెంకటసుబ్బారెడ్డి, సుమిత్రా నగర్ రామాలయం వద్ద 32,100 రూపాయలతో స్వామివారి లడ్డు ప్రసాదాన్ని మాడపూరు పెంచలయ్య, అమ్మ సెల్ పాయింట్ బండారు సురేష్ బాబు దక్కించుకోగా పలు ఏరియాలలో స్వామివారి లడ్డు, చెరకు గడెలు, వెండి గిన్నెలను అధిక మొత్తంలో పాడి సొంతం చేసుకొని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం పలు విగ్రహాలు నిమజ్జన కార్యక్రమానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు వెంకట రమణ, శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు మధ్య ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

వినాయకుడిని దర్శించుకున్న మున్సిపల్ ఛైర్మెన్ : పట్టణంలోని నెల్లూరు రోడ్ 10వ వార్డులో శుక్రవారం మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ సుందరరామి రెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఉత్సవ కమిటీ సభ్యులు మాలే రామచంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సాయికృష్ణ తో పాటు పలువురు కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువా, పూలమాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

సమాజసేవలో ఎపిఎండిసి సేవలు భేష్

ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త

సమాజసేవలో ఎపిఎండిసి సంస్థ నిర్వాహకులు అద్భుతమైన విశిష్ట సేవలను అమలు చేస్తున్నారని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీని వాసులు అన్నారు. శుక్రవారం దివంగతనేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా వైసిపి కార్యాలయంలో 5 మంది వికలాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు మాట్లా డుతూ గతంలో కరోనా నేపథ్యంలో ఎపిఎండిసి సంస్థ ఎంపి మిథున్‌రెడ్డి సహ కారంతో ఎన్నో ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయడంలో ఎంతో సఫలీకృతు లయ్యారని, అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ఎపిఎండిసి మేనేజింగ్ డైరెక్టర్ వత్తలూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అద్భుతమైన ఆదర్శవంతమైన విశిష్ట సేవలను ఏర్పాటు చేయడంలో ఆయనకు తిరుగులేరని అన్నారు. ఎపిఎండిసి సంస్థ మొదటి నుండి పేద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అద్భుతమైన సేవలు అందిస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎపిఎండిసి సంస్థ తాగునీటికి, కరోనా సమయంలో ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయడంలో వారి సేవలకు రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు నిరంతరం విశ్వాసంతో ఉంటారని అన్నారు. అనంతరం ఐదు మంది వికలాంగులకు ట్రైసైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎపిఎండిసి సిపిఒ వెంకటరమణయాదవ్, సగినాల సుబ్ర మణ్యం, అన్వర్‌బాషా, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దార్ల చంద్రశేఖర్, రామక్రిష్ణ, సుబ్రమణ్యంరాజు, వైఎస్ అన్వర్‌బాషా, కరిముల్లా, కొప్పల శంక రయ్య, భుజంగేశ్వర దేవాలయం ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, యోగానంద్, రమేష్, నాగేంద్ర, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్తు, మహిళ లకు పావలా వడ్డీ, జలయజ్ఞం, పిల్లలకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, పేదలకు రూ.2కే కిలో బియ్యం, ఇళ్లులేని వారికి ఇందిరమ్మ ఇళ్లను కట్టించి వారికి ఒక నీడను కల్పిం చారని అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ఉస్మా) జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, జనరల్ సెక్రటరీ రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాగేంద్రారెడ్డి, డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ జిల్లా అధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ 13వ వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని హెడ్ పోస్టాఫీస్ దగ్గర వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీతో కొన్ని వేల ప్రాణాలు వైఎస్ఆర్ కాపాడారని పేర్కొన్నారు. పేదల కోసం 108, 104 సర్వీస్‌లు అందించారని తెలిపారు. అందరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయా రన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మా నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్, రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు ఇ-క్రాప్ తప్పనిసరి

- ఏవో చంద్రమోహన్ రెడ్డి

బద్వేలు రూరల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

గూడెం రైతులతో ప్రతి నెలా మొదటి శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఆర్బీకే నందు సమావేశం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మరో మారు అవకాశం వచ్చిందని, పిఎం కిసాన్ ఇ-క్రాప్ చేయించుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే నమోదు చేయించుకోవాలని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి రైతుల కొరకు వారం రోజుల పాటు గడువు పెంచడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంట వేసే ప్రతి రైతు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు, ఏ పంట ఎన్ని ఎకరాలు అనే పూర్తి వివరాలు ఇ-క్రాప్ నందు నమోదు చేయించుకోవాలని లేదా రైతు భరోసా కేంద్రాల నందు, ఆన్‌లైన్ ద్వారా గానీ నమోదు చేసుకోవాలన్నారు. ఇ-పంట నమోదు పంటల మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి వీలుగా ఉంటుందని, సున్నా వడ్డీకే పంట రుణాలకు అర్హులవుతారని, పంట నష్ట పరిహారం ప్రభుత్వం ఇ-కేవైసీ నమోదు చేయించుకున్న వారికి మాత్రమే అందిస్తుందని, పంట భీమా వర్తించడానికి ఇ-క్రాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్లు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్నకు ఘన నివాళులర్పించిన వైసీపీ నాయకులు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :

దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతి పురస్కరించుకొని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రామిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచ పూడి సాయి కృష్ణ, రూరల్ వైసీపీ సీనియర్ నాయకులు బోడపాడు రామసుబ్బా రెడ్డితో పాటు పలువురు నాయకుల ఆధ్వర్యంలో నెల్లూరు రోడ్, మైదుకూరు రోడ్ సిద్దవటం రోడ్‌లో ఉండే వైఎస్సార్ కాంస్య విగ్రహాలకు పూల మాలలు వేసి వైఎస్సార్ జోహార్ అంటూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుగంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలోని అనాథ వృద్ధులకు పండ్లు వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ మరణించిన నేటికి 13 సంవత్సరాలు అవుతున్నా ఆయన భౌతికంగా మన మధ్యే ఉన్నారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరి ఆదరాభిమానాలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్. ప్రసాద్, యద్దారెడ్డి, పుత్తా శ్రీరాములు, సింగసాని శివయ్య, గానుగపెంట రమేష్ బాబు, కేశవరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, షరీఫ్, వాకమళ్ళ నారాయణ రెడ్డి, బిజ్జం రమణ, చెవుల వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్ రాజు, ముడమాల ప్రభాకర్ రెడ్డి, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, పోతిరెడ్డి గంగ